క్లుప్తంగా

కనకమహాలక్ష్మి దేవాలయానికి ఏసీ బహూకరణ



ఏసీ అందజేస్తున్న దాతలు

చీపురుపల్లి: పట్టణంలోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి రూ. 34 వేల విలువైన ఏసీని దాతలు బహూకరించారు. పట్టణానికి చెందిన మిరియాల జయబాబు, చిన కనకరత్నం కుమారుడు, కోడలు క్రాంతికుమార్, ప్రణాళిని ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్ (గోవింద్), వైస్‌చైర్మన్ సూరు కుమార్‌లకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఈఓ జి.శ్రీనివాస్, సూరు కామేష్, కింతలి శ్రీను, కంద్యాన వసంత్, ఎస్‌వీజీ శ్రీను, కింతలి మధు, సుంకరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్



పెదవేమలిలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

గంట్యాడ: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఓటర్లు సహకరించాలని విజయనగరం రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెదవేమలి, మురపాక, సిరిపురం గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్, పోలీసులతో కలిసి ఆదివారం సాయంత్రం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై సురేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

జామి: మండలంలోని బలరాంపురం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నదానం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

నేటి నుంచి పైడితల్లమ్మ పండగ

బొండపల్లి: మండలంలోని రోళ్లవాక గ్రామంలో పైడితల్లమ్మ పండగను మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ఆదివారం తెలిపారు. సోమవారం తొలేళ్ల ఉత్సవం, మంగళవారం ఉయ్యాల కంబాల ఉత్సవం, బుధవారం కనుమ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

వివాహిత బలవన్మరణం

- కత్తితో గొంతు కోసుకుని మృతి
- మనస్పర్థల కారణంగా భర్తకు దూరం
- ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- మృతురాలు ఉమాదేవి తాటిపూడి ఏపీఆర్‌జేసీలో లెక్చరర్



గుత్తికొండ ఉమాదేవి (ఫైల్ ఫోటో)

అనకాపల్లి: వివాహిత గొంతు కోసుకుని బలన్మరణానికి పాల్పడింది. మనస్తాపం వల్లే ఈ ఘాతుకానికి పాల్పడినట్టు తెలుస్తోంది. మండలంలో కొత్తూరు పంచాయతీ ముత్రాస్ కాలనీకి చెందిన గుత్తికొండ ఉమాదేవి విజయనగరం జిల్లా తాటిపూడి ఏపీ ఆర్‌జేసీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ప్రతిరోజు ఆమె అనకాపల్లి నుంచి విధులకు వెళ్లి వస్తున్నారు. ఈమెకు 2011లో ముత్రాసు కాలనీకి చెందిన ఆర్మీ ఉద్యోగితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. ఇది జరిగిన కొన్నాళ్లకు మనస్పర్థల కారణంగా వారిద్దరు విడిపోయారు. అప్పటినుంచి ఆమె తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె కత్తితో గొంతుకోసుకుని మృతి చెందింది. దీనిపై మృతురాలు ఉమాదేవి తండ్రి నూకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రవచనం



రామాయణంలోని పలు అంశాలను వివరిస్తున్న డాక్టర్ అద్దంకి శ్రీనివాస్

విజయనగరం టౌన్: పట్టణంలోని రింగురోడ్డు టౌన్ సెంటర్ లేఅవుట్‌లో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడకు చెందిన డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ ఆదివారం చేసిన రామాయణ అనుగ్రహ భాషణం ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పిల్లల బంగారు భవితకు.. జగనన్న అండ..



దత్తిరాజేరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు (ఫైల్)

- విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యాకానుక కిట్లు
- విద్యారంగం బలోపేతానికి చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ఫుల్



సంతగవిరమ్మ పేటలో జగనన్న విద్యాకానుక కిట్లు అందిస్తున్న హెచ్‌ఎం బంగారునాయుడు (ఫైల్)

శృంగవరపుకోట/చీపురుపల్లి/దత్తిరాజేరు: పేద, ధనిక భేదం లేదు.. కులం,మతం తేడా చూడలేదు.. అన్నివర్గాల పిల్లలూ ఉన్నత చదువులు చదవాలన్నదే ఆయన లక్ష్యం.. చిన్నారులు బాగా చదువుకు ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే లక్ష్యంతో విద్యారంగాన్ని బలోపేతం చేసిన ధీశాలి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలు చేయడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగ్‌లు, షూస్, బైజూస్ ట్యాబ్ లు మంజూరు చేయడంతో పాటు స్మార్ట్ టీవీల ద్వారా టోఫెల్ స్థాయి కోచింగ్ ఇస్తూ సర్కార్ బడులను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలకు తల్లిదండ్రులు ఆకర్షితులై తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.

ఆర్నెళ్లు దాటినా..

గత ప్రభుత్వ పాలనలో పాఠశాలలు ప్రారంభమైన ఆరునెలల వరకు పుస్తకాలు వచ్చేవి కావు. యూనిఫారాలు ఇచ్చేవారు కాదు. దీంతో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక విద్యారంగ బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. పాఠశాలల ప్రారంభ సమయంలోనే విద్యాకానుక కిట్లు అందజేశారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్, మూడు జతల యూనిఫారాలు, రెండు జతల బూట్లు, సాక్స్‌లు, బెల్ట్, డిక్షనరీ అందజేయడంతో నిర్ణీత ప్రణాళిక ప్రకారం తరగతులు నిర్వహించేవారు. గతంలో పిల్లల చదువు కోసం ఎన్నో ఇబ్బందులు పడిన తల్లిదండ్రులు జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక దర్జాగా చదివించుకుంటున్నారు.

58,278 మంది విద్యార్థులకు...

చీపురుపల్లి నియోజకవర్గంలోని చీపురుపల్లి,గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల్లో 19,339 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ప్రభుత్వం అందజేసింది. దీనికి గాను రూ.16,14, 63,384 నిధులు వెచ్చించింది. ఎస్.కోట నియోజకవర్గంలోని కొత్తవలస, లక్కవరపుకోట, శృంగవరపుకోట, వేపాడ,జామి మండలాల్లో 22,074 మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్లు అందజేసేందుకు ప్రభుత్వం రూ.15.47కోట్లు ఖర్చు చేసింది. గజపతినగరం నియోజకవర్గంలోని దత్తిరాజేరు, గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ మండలాలకు సంబంధించి 16,865 మంది విద్యార్థులకు 11,85,60,000 రూపాయల విలువైన విద్యాకానుక కిట్లు అందజేశారు. నాలుగు సంవత్స రాలు వరుసగా వేసవి సెలవులు ముగియక ముందే మండలాలకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు రంగుల బొమ్మలతో కూడిన పిక్టోరియల్ డిక్షనరీలు అందజేశారు. అలాగే ఆరు నుంచి పదో తర గతి విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందశారు.

విద్యార్థులకు వరం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయి. విద్యాకానుక ద్వారా అవసరమైన సామగ్రి అందించడంతో తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలు చేయడం విద్యార్థులకు వరంగా మారింది.

నాణ్యమైన విద్య..



మేనమామ తన అక్కచెల్లెమ్మల పిల్లల కోసం ఎలా తపన పడతారో జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల చదువుల కోసం అంతలా తపన పడుతున్నారు. ఇప్పుడు సర్కారు స్కూల్లో మంచి చదువు చెబుతున్నారు. మా పిల్లల్ని పెద్ద పెద్ద స్కూళ్లలో చదివించలేక పోతున్నామనే బెంగ లేదు. మా అమ్మాయి ప్రమీల గ్రామంలోని పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.

– జాగరపు దేవి, ధర్మవరం గ్రామం, ఎస్.కోట మండలం.

మేనమామలా ఆదుకున్నారు..



నా భర్త కార్పెంటర్‌గా పనిచేస్తుండగా.. నేను గృహిణిగా ఉన్నాను. మాకు ఒక పాప, ఒక బాబు. అమ్మాయి అపర్ణ బొద్దాం ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. జగన్ సీఎం కాగానే అమ్మఒడి పథకం పథకం కింద వరుసగా రూ. 15 వేలు, రూ. 14 వేలు, రూ.13 వేలు వచ్చా యి. విద్యాకానుక పేరుతో యూనిఫారాలు, బుక్స్, షొక్సులు, బూట్లు, డిక్షనరీ, తదితర 9 వస్తువులు ఇవ్వడంతో ఎటువంటి ఆర్థిక భారం మాపై పడలేదు.

– బల్లంకి శారదాదేవి, గృహిణి, బొద్దాం, వేపాడ

జగనన్నకు రుణపడి ఉంటాను..



నేను, నా భర్త కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మా పాప గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది.ఆమెకు పుస్తకాలు, యూనిఫారాలు కొనేందుకు నానా ఇబ్బందులు పడేదాన్ని. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అన్నీ ప్రభుత్వమే సమకూర్చింది. ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటాను.

– గొరపల్లిలక్ష్మి, దేశపాత్రునిపాలెంగ్రామం, కొత్తవలస మండలం

జగన్‌మామ చదివిస్తున్నారు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 వతరగతి చదువుతున్నాను. మా గ్రామంలో కొందరు కార్పొరేట్ పాఠశాలకు యూనిఫామ్, షూస్ వేసుకొని వెళ్తుంటే నాకూ వేసుకోవాలని ఉండేది. జగన్‌మామ వల్ల ఇప్పుడా కల నెరవేరింది. ప్రతిరోజూ యూనిఫారం, బూట్లు వేసుకుని పాఠశాలకు వెళ్తున్నాను. పుస్తకాలు కూడా ఇచ్చారు. మధ్యాహ్న భోజనం కూడా పెడుతున్నారు.

– గొర్లె దిలీప్, మెరకముడిదాం

బాగా చదువుకుంటున్నాను..



ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకుంటున్నాను. కోడూరు ప్రాథమిక పాఠశాలలో మూడు తరగతి చదువుతున్నాను. ప్రభుత్వం విద్యాకానుక కిట్ల ద్వారా పుస్తకాలు, బూట్లు, బ్యాగ్, సాక్సులు, టై, బెల్ట్, డిక్షనరీలు అందాయి.

– గేదెల దేదీప్య, కోడూరు

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



వేపాడ మోడల్ స్కూల్‌లో పరీక్ష నిర్వహణ తీరును పరిశీలిస్తున్న విజయనగరం డిప్యూటీ డీఈఓ రమణ



షికారుగంజిలో పరీక్ష కేంద్రాన్ని సందర్శిస్తున్న బొబ్బిలి డిప్యూటీ డీఈఓ మోహన్‌రావు

మెరకముడిదాం/వేపాడ/దత్తిరాజేరు: మెరకముడిదాం మండలంలోని గర్భాంతో పాటు వేపాడ మండల కేంద్రం, దత్తిరాజేరు మండలంలోని షికారుగంజి మోడల్ స్కూళ్లలో 2024–25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మెరకముడిదాం మండలంలో 248 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 236 మంది, వేపాడలో 184 మంది దరఖాస్తు చేసుకోగా 170 మంది, దత్తిరాజేరు మండలంలో 152 మంది దరఖాస్తు చేసుకోగా 82 మంది పరీక్షకు హాజరయ్యారని ఆ పాఠశాలల ప్రిన్సిపాళ్లు డి.వి.ఎస్.అరుణ, ఈశ్వరరావు, ప్రసన్నలక్ష్మి తెలిపారు. వేపాడ, షికారుగంజిలోని పరీక్ష కేంద్రాలను విజయనగరం, బొబ్బిలి డిప్యూటీ డీఈఓలు కె.వి.రమణ, మోహనరావు సందర్శించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు. షికారుగంజి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

వలంటీర్ల రాజీనామా

గంట్యాడ: మండలంలోని రెండు సచివాలయాల పరిధిలో పలువురు వలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. పెనసాం సచివాలయం పరిధిలో ఉన్న 11 మంది వలంటీర్లు, కొండతామరపల్లి సచివాలయం పరిధిలోని కొత్తవెలగాడకు చెందిన 10 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఇప్పటికే జగ్గాపురం, మదనాపురం, మధుపాడ, నరవ, నీలావతి, తదితర గ్రామాల వలంటీర్లు రాజీనామా చేశారు.



కొత్త వెలగాడలో రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

'సిద్ధం' సభను విజయవంతం చేయండి

- వైఎస్సార్‌సీపీ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: జిల్లా కేంద్ర సమీపంలోని చెల్లూరు వద్ద ఈ నెల 23న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు కోరారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సభ జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 రోజులుగా జరుగుతున్న సిద్ధం బస్సుయాత్రకు విశేష స్పందన వస్తోందన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, తదితరులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కందుల కృష్ణ, జనార్దన్, బీటీఆర్, యాదవ్, రొబ్బి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే భరోసా



వేములాపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి తదితరులు

శృంగవరపుకోట: జగనన్నతోనే అక్క చెల్లెమ్మలకు ఆర్థిక భరోసా దక్కుతుందని, మహిళా సాధికారత సాధ్యమని రాష్ట్ర జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి చెప్పారు. ఆదివారం రాత్రి మండలంలోని వేములాపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరపున స్వాతిరాణితో పాటు ఎస్.కోట జెడ్పీటీసీ ఎం.లక్ష్మి, తలారి గ్రామ సర్పంచ్ రంధి అరుంధతి, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, ధర్మవరం ఎంపీటీసీ డోల కనకమహాలక్ష్మి తదితరులు ఇంటింట ప్రచారం చేశారు. ఈసందర్భంగా స్వాతిరాణి మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాతే మహిళా సాధికారత దక్కిందన్నారు. రాజకీయ పదవుల్లోనే కాకుండా సంక్షేమ పథకాల్లోనూ, పారిశ్రామిక, ఉపాధి రంగాల్లో మహిళలకు సింహభాగం కేటాయించి అతివల అభివృద్ధికి అండ గా నిలిచారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు దక్కుతున్న హోదా, గౌరవం, ఆర్థిక స్వేచ్ఛ, సమానత్వం కొనసాగాలంటే మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని బలపర్చాలని కోరారు.

ఆర్యవైశ్యులకు సముచిత స్థానం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి



సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు

కొత్తవలస: ఆర్యవైశ్యులకు వైఎస్సార్‌సీపీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, వారికి అండగా ఉంటామని ఎమ్మెలే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని సబ్బవరం రోడ్డులోని కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమా వేశం ఆదివారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కొత్తవలస, శృంగవరపుకోట మండల కేంద్రాల్లో ఆర్యవైశ్యుల సామాజిక భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని, అర్హులందరికీ ఇళ్లస్థలాలను కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులతో పాటు, ప్రతినిధులు చెరుకూరి నాగరాజు, హనుమాలశెట్టి నానాజీ, పచ్చిపులుసు ఈశ్వరరావు, మూర్కరి నానీ, కొత్తవలస వర్తక సంఘం అధ్యక్షుడు మూర్కరి తాత, మేజర్ పంచాయతీ వార్డు మెంబర్లు కారుమూరి కృష్ణ, పూసర్ల రఘు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొదల స్వామినాయుడు, పూసర్ల నాని, మేలాస్త్రి అప్పారావు, బొంతల వెంకటరావు, వై.మాధవరావు పాల్గొన్నారు.

పారదర్శక పాలన అందించాం

- సచివాలయ వ్యవస్థతో ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు
- సంక్షేమ సారథి సీఎం జగన్‌ను ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



మరుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి, లంచాలకు తావులేని పారదర్శకపాలన అందించిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరుపల్లి, పాతబగ్గాం గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ప్రచారసభల్లో ఎమ్మెల్యే మాట్లా డుతూ పరిపాలనలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే పారదర్శకంగా అందుతున్నాయని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా ఒకటో తేదీ ఉద యాన్నే వలంటీర్లు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసేవారని, నిస్వార్థంగా సేవలందించిన వలంటీర్లపై చంద్రబాబునాయుడు పగబట్టి తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, వారి సేవలను అడ్డుకున్నారని ప్రజలకు వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం జగన్ అమలు చేశారని, నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నా రు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలు ఇచ్చి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్క హామీని శతశాతం అమలు చేయకుండా అన్ని వర్గాలనూ మోసం చేశా రని గుర్తు చేశారు. ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. మన బడి నాడు –నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దామని, గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామని చెప్పారు. పేదల జీవితాలను మెరుగుపరచాలని తపనపడుతు న్న సీఎం జగన్‌కు మీరంతా అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ నాయకుల మాయమాటలు, బూటకపు హామీలను నమ్మవద్దని సూచించారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి పద్మావతి, నాయకులు గెద్ద రమేష్, బొత్స సాయి గురునాయుడు , పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పురిటిపెంట ఉప సర్పంచ్ మండల సురేష్, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కనకల సుబ్రహ్మణ్యం, పొటూర్ను శ్రీనివాసరావు, పాతబగ్గాం ఎంపీటీసీ అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మోసపూరిత హామీలను నమ్మవద్దు

- ఎన్నికలు వస్తేనే టీడీపీ వారికి ప్రజలు గుర్తుకువస్తారు
- సీఎం జగన్ ఆదేశాలతో ఈ ఐదేళ్లూ ప్రజల మధ్యే ఉన్నాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జామి: ఎన్నికలు వచ్చినప్పుడే టీడీపీ నాయకులకు ప్రజలు గుర్తుకు వస్తారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని శిరికిపాలెం, కుద్దిపాలెం, నారాయణపురం గ్రామాల్లో ఆది వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడి చిన ఐదేళ్లలో సీఎం జగన్ ఆదేశాలతో నిత్యం ప్రజల మధ్యే ఉన్నానని, గడప గడపకూ వెళ్లి ప్రజల కష్ట, సుఖాలు తెలుసుకున్నానని అన్నారు. గ్రామాల్లో సమస్యలను స్వ యంగా పరిశీలించి, వాటిలో అధిక శాతం పరిష్క రించామని చెప్పారు. గతంలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న లలితకుమారి గ్రామాల్లో ఏనాడైనా తిరిగారా, ఏ ఇంటికైనా వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయం కావడంతో టీడీపీ నాయకులు ఇప్పుడు ఇళ్ల వద్దకు వచ్చి మోసపూరిత హామీలు ఇస్తారని, వారి ని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారని, సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విశాఖ పట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, జేసీఎస్ కన్వీనర్ శిరెడ్డి చందునాయుడు, పార్టీ జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి గుడివాడ రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, అలమండ సర్పంచ్ కోట పాపమ్మ, అలమండ ఉపసర్పంచ్ లగుడు దేముడు, నాయకుడు గాలి చైతన్యకుమార్, శిరికిపాలెం మాజీ సర్పంచ్ గుడివాడ బంగారునాయుడు పాల్గొన్నారు.



శిరికిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు